**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**ఇంధన శాఖ**

**ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విద్యుత్ నగదు బదిలీ పథకం- మార్గదర్శకాలు –విడుదల.**

---

**ఇంధన (విద్యుత్.I) శాఖ**

**జి ఓ యమ్ యస్ సంఖ్య.22** **తేదీ: 01/09/2020**

**ఈ క్రింద చదవండి:**

**భారత ప్రభుత్వం ,ఆర్థిక శాఖ వారి లేఖ సంఖ్య F.No.40(06)/PF-S/2017-18/Vol.V, తేదీ: 17.05.2020**

**ఉత్తర్వు:-**

రాష్ట్ర ఆర్థిక ప్రగతికి వ్యవసాయ రంగం చాలా కీలకం. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నవరత్నాలలో ఉచిత వ్యవసాయ విద్యుత్ సరఫరాఅత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ఉచిత వ్యవసాయ విద్యుత్ సరఫరా కొరకు ప్రతి సంవత్సరం దాదాపు రు. **8400 /-** కోట్ల రూపాయలు ఖర్చు చేసి **12,000** మిలియన్ యూనిట్లు పైబడి విద్యుత్తు, రైతుల కొరకు కొనుగోలుచేసి, దాదాపు 18 లక్షల వ్యవసాయ వినియోగదారులకి ఉచితంగా సరఫరా చేస్తోంది (విద్యుత్ కంపెనీలు సమర్పించిన వివరాలు అనుబంధం-I లో చూడండి). ఉచిత వ్యవసాయ విద్యుత్ తో పాటు, గృహ విద్యుత్ రంగానికి రు. **1707 /-** కోట్లు, ఆక్వా రంగానికి మరో రు. **450/-** కోట్లు, షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు తెగల వారి గృహావసరాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కోసం మరో రు. **220/-** కోట్లు సబ్సిడీ గా కేటాయించబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాలకు మరియు వినియోగదారుల వర్గాలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2020-21) లో దాదాపు రు. **11,000 కోట్లు** విద్యుత్ సబ్సిడీ మరియు ఇతర రాయితీల రూపంలో అందిస్తోంది. వ్యవసాయం, గృహావసరాలు, ఆక్వా రంగాలతో పాటుగా, చిన్న, మధ్య తరగతి వినియోగ వర్గలైన, చేనేత, స్వర్ణ కారులు, రజకులు, క్షురకులు మొదలగు వారికి ఈ విద్యుత్ సబ్సిడీ అందించబడుతోంది.

2. రాబోయే 30 సంవాత్సరాల పాటు, ఈ ఉచిత విద్యుత్ పథకం నిర్విఘ్నంగా, నిరాటంకంగా, రైతులపై ఒక్క పైసా భారం పడకుండా అమలవ్వాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పది వేల మెగా వాట్ల సౌర విద్యుత్ ప్లాంటులను చేపడుతోంది. దీనికోసం ప్రత్యేకంగా ఆంధ్ర ప్రదేశ్ హరిత ఇంధన కార్పొరేషన్ (ఏపి. జి ఈ సి ఎల్) ను ఏర్పాటు చేసింది. ప్రభుత్వం రు. 1700/- కోట్ల రూపాయలతో పగటిపూట 9 గంటలు విద్యుత్ అందించడానికి కొత్త సబ్ స్టేషన్లు, లైన్ల పనులు విద్యుత్ కంపెనీల ద్వారా యుద్ధ ప్రాతి పదికన చేయిస్తోంది.

3. కేంద్ర ప్రభుత్వం 17 మే 2020 తేదీన, రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు నిధులు మంజూరు చెయ్యడానికి నాలుగు రంగాలలో సంస్కరణలు తప్పనిసరి చేశారు. వాటిల్లో విద్యుత్ రంగానికి సంబంధించి "వ్యవసాయ విద్యుత్ కొరకు రైతులకు నగదు బదిలీ పథకం (వి.న.బ.)" ప్రధానమైనది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం రెండు అంశాలు నిర్దేశించింది. మొదటిది, 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి వి.న.బ. ద్వారా, నగదు రైతు ఖాతాల్లోకి బదిలీ చెయ్యాలి. అలా బదిలీ చేసిన నగదు నుండి, రైతులు విద్యుత్ కంపెనీకి చెల్లింపు చెయ్యాలి. రెండవది, వి.న.బ. కనీసం ఒక్క జిల్లాలో 31 డిసెంబర్, 2020 నాటికి అమలు చెయ్యాలి.

4. ప్రభుత్వం, మొత్తం విషయాన్ని, జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, రాష్ట్రంలో 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి, రైతుకు మేలు చేయాలన్న ఉద్దేశ్యంతో, దిగువనున్న 'వ్యవ సాయ విద్యుత్ నగదు బదిలీ పథకం' ప్రవేశ పెట్టడానికి నిర్ణయించింది.

**4.1. ఈ పథకం క్రింద:**

(అ) రైతు జేబునుండి ఒక్క పైసా చెల్లించనక్కరలేదు.

(ఆ) నెలవారీ నమోదైన బిల్లు మొత్తం ముందుగానే, ప్రభుత్వం రైతు ఖాతాలోకి జమ చేస్తుంది.

(ఇ) అలా ప్రభుత్వం నుండి అందుకున్న అంతే బిల్లు మొత్తాన్ని, రైతు తిరిగివిద్యుత్ కంపెనీకి చెల్లించాలి.

**4.2. వి.న.బ. వల్ల చేకూరే లాభాలు:**

(అ) దీని వల్ల రైతులకు ప్రభుత్వం నుండి ఎంత ధన సహాయం అందుతోందో అన్నది రైతుకి స్పష్టం అవుతుంది.

(ఆ) ప్రభుత్వం నుండి అందుకున్న ధనం, విద్యుత్ కంపెనీకి బిల్లు రూపంలో చెల్లించడం వల్ల రైతన్నకు, విద్యుత్ కంపెనీని, నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం అడిగే హక్కువస్తుంది

(ఇ) విద్యుత్ కంపెనీల పారదర్శకత పెరుగుతుంది

(ఈ) కంపెనీల విద్యుత్ కొనుగోలు - వినియోగం – వృధా లెక్కలు తెలుస్తాయి; తద్వారా విద్యుత్ వృధా/ నష్టాలు అరికట్టవచ్చు

**5. అమలు కమిటీలు/పర్యవేక్షకులు –ప్రచారం – సమస్యల పరిష్కారం:**

5.1. **కమిటీలు**: మొత్తం వి.న.బ. పథకం అమలు, క్రింది క్షేత్ర స్థాయి కమిటీలు పర్యవేక్షిస్తాయి. పథకం అమలు పూర్తయ్యేవరకు ప్రతి వారం కమిటీలు సమావేశమవ్వాలి.

(i) **గ్రామ స్థాయి**: నమోదు ప్రక్రియ గ్రామ సచివాలయాలలో వి.న.బ. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుంది. వి.న.బ. **గ్రామ కమిటీ** లో గ్రామ రెవెన్యూ అధికారి అధ్యక్షుడుగా, లైన్ మ్యాను మరియు ఎనర్జీ అసిస్టెంటు కన్వీనరుగా, వ్యవసాయ అసిస్టెంటు సభ్యుడుగా ఉంటారు.

(ii) **వి.న.బ.మండల కమిటీ**: తహసిల్దారు అధ్యక్షుడిగా, స్థానిక విద్యుత్ కంపెనీ ఇంజనీరు కన్వీనరుగా, వ్యవసాయ అధికారి, పంచాయతీ అధికారి మెంబర్లుగా ఉంటారు.

(iii) **వి.న.బ.డివిజను కమిటీ**: డివిజను స్థాయిలో, సబ్-కలెక్టరు/ ఆర్.డి.ఓ. అధ్యక్షుడిగా, విద్యుత్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కన్వీనరుగా, వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు, డివిజనల్ పంచాయతీ అధికారి మెంబర్లుగా ఉంటారు.

(iv) **వి.న.బ.జిల్లా కమిటీ:** జిల్లా కలెక్టరు అధ్యక్షుడిగా, విద్యుత్ కంపెనీ సూపరింటెండింగు ఇంజనీరు కన్వీనరుగా, వ్యవసాయ జాయింటు డైరెక్టరు, జిల్లా పంచాయతీ అధికారి, సి.ఈ.ఓ జిల్లా పరిషత్ మెంబర్లుగా ఉంటారు.

(v) **కంపెనీ స్థాయి బోర్డు:** విద్యుత్ కంపెనీ ఛైర్మన్ మరియు మానేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో బోర్డు ఈ ప్రక్రియ అమలు చేస్తుంది.

(vi) **ప్రభుత్వ స్థాయి కమిటీ:** ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన, ఇంధన శాఖ కార్యదర్శి కన్వీనరుగా, సి.ఎఫ్.ఎం.ఎస్. సి.ఇ.ఓ., వ్యవసాయ శాఖ కమీషనరు, రెవెన్యూ శాఖ వెబ్ లాండ్ ఇన్ ఛార్జీ అధికారి సభ్యులుగా ఉంటారు.

**5.2. ప్రచారం:**

(i) విద్యుత్ కంపెనీ బోర్డు ప్రప్రధమంగా జిల్లా వారీ/ డివిజను వారీ ఇంజనీర్లు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసుకుని అవగాహన కల్పించాలి.

(ii) అవసరమైన కర పత్రాలు, పోస్టర్లు వంటి ప్రచార సామగ్రి తయారు చెయ్యాలి. **తరచూ అడిగే అడిగే ప్రశ్నలు, వాటికి జవాబులు** కూడా కర పత్రాల రూపంలో జిల్లా కమిటీ సూచనల మేరకు విద్యుత్ కంపెనీ వారు తయారు చేస్తారు. మొత్తం **ప్రచార సామగ్రి** క్షేత్ర స్థాయి కమిటీలకి అందజేయాలి.

(iii) ప్రతి గ్రామంలో పథకం ఉద్దేశాలు వివరిస్తూ **కర పత్రాలు** పంపిణీ చేసి, గ్రామ సచివాలయంలో **పోస్టర్లు** అతికించి, రైతులతో **మీటింగులు**పెట్టాలి. ప్రతి రైతుకు అవగాహన కల్పించాలి. అన్ని అనుమానాల నివృత్తి ఈ సమావేశాల ద్వారా, సిబ్బంది ద్వారా చెయ్యాలి. ఈ పని వి.న.బ. గ్రామ కమిటీ చేస్తుంది.

**5.3. సమస్యల పరిష్కారం:**

వి.న.బ. కమిటీలు, వారి వారి స్థాయిల్లో **రైతులను/ రైతు ప్రతినిధులను సమావేశ** పరిచి పథకం అమలు వివరిస్తారు. వారి స్థాయి లో సమస్యలు పరిష్కరించి, ఇతర సమస్యలుంటే పై స్థాయికి ఫోను/ఇ-మెయిలు ద్వారా వెంటనే నివేదించి పరిష్కారం చూపాలి.

**6. నమోదు ప్రక్రియ:**

(i) ప్రస్తుతం ఉచిత వ్యవసాయ విద్యుత్ పొందుతున్న అందరు వ్యవసాయ వినియోగదారులకు ఈ పథకం వర్తిస్తుంది.

(ii) మొత్తం నమోదు ప్రక్రియకు **స్థానిక విద్యుత్ కంపనీ** బాధ్యత వహిస్తుంది. వి.న.బ. కమిటీల ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ జరుగుతుంది.

(iii) రైతులందరి దగ్గర **దరఖాస్తులు తీసుకుంటారు**.ఈ పని వి.న.బ. గ్రామ కమిటీ చేస్తుంది.

(iv) ప్రతి దరఖాస్తు **కె.వై.సి., ఆధార్, బోరు అక్షాంశాలు** (కో ఆర్డినేటులు), బోరు **సర్వే నంబరు** తదితర వివరాలతో తీసుకుంటారు. ఈ పని వి.న.బ. గ్రామ కమిటీ చేస్తుంది.

(v) చాలా కనెక్షన్లు పూర్వపు భూయజమానుల పేర్లమీద ఉన్నాయి. అటువంటి కనెక్షన్లన్నీ ప్రస్తుత యాజమానుల **పేర్లమీదకి మారుస్తారు**. పట్టాదారు పాసు పుస్తకం, భూయాజమాన్య హక్కు పత్రం ఆధారంగా పేరు మారుస్తారు. ప్రస్తుత యజమానికి పేరుమార్పిడికి అవసరమైన రెండు పత్రాలు అందుబాటులో లేకపోతే, గ్రామ రెవెన్యూ అధికారి ధృవీకరించిన వాంగ్మూలం ఆధారంగా పేరు మార్చబడుతుంది. పేరు మార్పిడి విచారణ ప్రక్రియ ఫోనులో వీడియో తీసి భద్ర పరచాలి.ఈ పని విద్యుత్ కంపెనీ అసిస్టెంటు ఇంజనీరు చేస్తారు.

(vi) ప్రతి **కనెక్షను ధృవీకరిస్తారు**.ఈ పని విద్యుత్ కంపెనీ సహాయక ఇంజనీరు/ఉప కార్యనిర్వాహక ఇంజనీరు చేస్తారు.

(vii) **అనధికార కనెక్షన్లు** లేదాఅదనపు లోడు కనెక్షన్లు ఉన్నట్లయితే, నిర్దేశించిన డెవలప్మెంట్ మరియు సెక్యూరిటి డిపాజిట్ చెల్లించిన తరువాత కనెక్షను **క్రమ బద్దీకరిస్తారు**. ఈ పని విద్యుత్ కంపెనీ సహాయక ఇంజనీరు/ఉప కార్యనిర్వాహక ఇంజనీరు చేస్తారు.

(viii) వ్యవసాయ కనెక్షను యజమాని పేరు, భూ యజమాని పేరు, ఆధార్ నంబరు పేరు,బ్యాంకు ఖాతా పేరు ఒక్కటే ఉండేలా **సరిపోలుస్తారు**. ఈ పని అస్సిస్టెంటు ఇంజనీరు చేస్తారు.

(ix) విద్యుత్ కంపెనీలు సేకరించే **ఐ.టి. సమాచారం**, ఆర్థిక శాఖ సి.యెఫ్.యెమ్.యెస్. ఐ.టి. సమాచారం,వ్యవసాయ శాఖ ఇ-పంటలోనున్న ఐ.టి. సమాచారం, రెవెన్యూ శాఖ వెబ్ లాండు ఐ.టి. సమాచారం,నాలుగూ ఒకే రకమైన డేటా ప్రమాణాలు కలిగి ఉండాలి. దీని వలన ఒకరి వద్దనున్న ఐ.టి. సమాచారం ఇంకొకరు నేరుగా వాడవచ్చు. ఈ పని విద్యుత్ కంపెనీ ఛైర్మన్ మరియు మానేజింగ్ డైరెక్టర్ చేస్తారు.

**7. ప్రత్యేక బాంకు ఖాతాలు:**

ఇప్పటికే రైతుల పేరు మీద ఉన్న బ్యాంకు ఖాతాలు వి.న.బ. కొరకు వాడే అవకాశం ఉంది. కానీ పాత బాంకు ఖాతాలు వాడినట్లయితేకొన్ని నష్టాలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రతినెలా జమ చేసే విద్యుత్ సబ్సిడీ, బాంకులు పాత అప్పులు ఉన్నాయన్న నెపంతో వాటిని పేరు చేసి తమ ఖాతాలోకి జమ చేసేసుకొనే అవకాశం ఉంది. అదే విధంగా నగదు బదిలీ చేసేటప్పుడు కానీ, విద్యుత్ కంపెనీలకి చెల్లింపుల్లోకానీ జాప్యం జరగడానికి అవకాశముంది. అందుచేత, వి.న.బ. కోసం రైతుల పేరుమీద ప్రత్యేకమైన బాంకు ఖాతాలు తెరవాలని నిర్ణయించడమైనది. ఈ ఖాతాలు కేవలం 'విద్యుత్ సబ్సిడీ నగదు బదిలీ పథకం' కొరకు మాత్రమే వినియోగిస్తారు. బ్యాంకు ఖాతాలు తెరిచే ప్రక్రియ క్రింది విధంగా జరుగుతుంది.

(i) రైతుల పేరు, ఆధారు నంబరు తదితర వివరాలతో ఉన్నటువంటి దరఖాస్తులు విద్యుత్ కంపెనీ సర్వరులో నిక్షిప్తం చేస్తారు.ఈ పని విద్యుత్ కంపెనీ ఛైర్మన్ మరియు మానేజింగ్ డైరెక్టర్ చేస్తారు.

(ii) అలా నిక్షిప్తం చేసిన వివరాలు ప్రభుత్వానికి అందచేస్తారు. ఈ పని విద్యుత్ కంపెనీ ఛైర్మన్ మరియు మానేజింగ్ డైరెక్టర్ చేస్తారు.

(iii) ఆ వివరాలతో ప్రభుత్వం, ప్రతి రైతు పేరున ఒక ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా తెరిపిస్తుంది.ఈ పని ప్రభుత్వ ఆర్థిక శాఖ చేస్తుంది.

**8. మీటరింగు ప్రక్రియ:**

(i) వి.న.బ. కోసం, విద్యుత్ సంస్థలు వీలైన చోట స్మార్టు మీటరు, వీలు లేని చోట ఇన్ఫ్రారెడ్ సమాచార ప్రామాణికం గల (ఐ.ఆర్.డి.ఏ.) మీటరు వాడతారు.

(ii) వీటికి అవసరమయిన నిధులు విద్యుత్ బిల్లుతో కలిపి సబ్సిడీ రూపంలో ప్రభుత్వం చెల్లిస్తుంది.

(iii) మీటర్లు బిగించడం, మరమ్మత్తుల బాధ్యత విద్యుత్ కంపెనీలు చూసుకుంటాయి.

పై అంశాలకి సంబంధించి తదుపరి చర్యలు విద్యుత్ కంపెనీల ఛైర్మన్ మరియు మానేజింగ్ డైరెక్టర్లు తీసుకుంటారు.

**9. బిల్లు చెల్లింపు ప్రక్రియ:**

ప్రభుత్వం బిల్లు చెల్లింపు ప్రక్రియలో ఒకింత జాప్యం జరిగినప్పటికీ, విద్యుత్ కంపెనీలు ఎట్టి పరిస్థితుల్లో రైతులకి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగించడానికి వీలు లేదు. ఈ నిబంధనకి అనుగుణంగా బిల్లు చెల్లింపు ప్రక్రియ జరుగుతుంది.

(i) ప్రతి నెలా విద్యుత్ కంపెనీలు మీటరు రీడింగు చూసి, విద్యుత్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన రేట్ల ప్రకారం, బిల్లులు తయారు చేస్తాయి.

(ii) అలా తయారు చేసిన బిల్లులు నెల నెలా విద్యుత్ కంపెనీలు ప్రభుత్వానికి సమర్పిస్తాయి. ఇందు కొరకు ఆర్థిక శాఖ ఒక ప్రత్యేక రకమైన బిల్ ఫారము తయారు చేసి సి.ఎఫ్.ఏం.ఎస్.లో అందుబాటులో ఉంచుతుంది.

(iii) నెల వారీ విద్యుత్ కంపెనీలు సమర్పించిన బిల్లులని ప్రభుత్వ ఇంధన శాఖ ఆమోదిస్తుంది.

(iv) ఆమోదించిన బిల్లులకి ప్రభుత్వ ఆర్థిక శాఖ నిధులు విడుదల చేస్తుంది.

(v) విడుదల చేసిన డబ్బు మొత్తం ప్రత్యేకంగా రైతుల కోసం తెరిచిన ఖాతాలలోకి జమ అవుతుంది.

(vi) అలా రైతుల ఖాతాలలో జమ అయిన మొత్తం, మరలా విద్యుత్ కంపెనీల ఖాతాలోకి ఎవరి ప్రమేయం లేకుండా జమ అవుతుంది.

(Vii). నెల వారీగా వాడబడిన వినియోగం మరియు రైతు ఖాతా లోకి విడుదలచేసిన మొత్తం, దాని నుంచి రైతు పంపిణీ సంస్థకు బదలాయించిన మొత్తం వివరాలు ఎప్పటికప్పుడు రైతుకు (వ్యవసాయ విద్యుత్ వినియోగదారు) తెలియచేయబడతాయి.

10. **అమలులోఇబ్బందులు:**

వి.న.బ. అమలులో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వివరణలు, సవరణలు, మార్గదర్శకాలు ఎప్పటికప్పుడు జారీ చెయ్యడానికి ఇంధన శాఖకి అధికారం జారీ చేయడమైనది.

11. విద్యుత్ కంపెనీల చైర్మన్లు మరియు మేనేజింగ్ డైరెక్టర్లు మరియు జిల్లా కలెక్టర్లు తదుపరి చర్యలు తీసుకోగలరు.

12. ఈ ఉత్తర్వులు ఆర్థిక శాఖ వారి #నోట్ నెం 12 ద్వారా ఆమోదముతో జారీ చేయ బడ్డాయి.

**(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారి ఆదేశముల మేరకు మరియు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)**

**శ్రీకాంత్ నాగులాపల్లి**

**ప్రభుత్వ కార్యదర్శి**

**ఈ క్రింది వారికి:**

విద్యుత్ కంపెనీల చైర్మన్లు మరియు మేనేజింగ్ డైరెక్టర్లు.

అన్ని జిల్లాల కలెక్టర్లు.

ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ శాఖ.

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, రెవిన్యూ శాఖ.

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక శాఖ.

ముఖ్య సంచాలకులు, భూ పరిపాలన(సి సి యల్ ఏ), గొల్లపుడి, విజయవాడ.

ముఖ్య కార్యనిర్వాహక అధికారి, సి యఫ్ యం యస్, ఆంధ్రప్రదేశ్.

ప్రభుత్వ కార్యదర్శి, సమాచార సాంకేతిక శాఖ.

చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.

**నకలు:**

ముఖ్యమంత్రి గారి ప్రత్యేక కార్యదర్శి వారి ఆంతరంగిక కార్యదర్శికి.

ఇంధన శాఖ మంత్రి వారి ఆంతరంగిక కార్యదర్శికి.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారి ఆంతరంగిక కార్యదర్శికి.

ఇంధన శాఖ కార్యదర్శి వారి ఆంతరంగిక కార్యదర్శికి.

**//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//**

**విభాగాధికారి**

## అనుబంధం - I

### పట్టిక 1. సారాంశం

| # | అంశం | పరిమాణం |
|---|---|---|
| 1 | మొత్తం వ్యవసాయ కనెక్షన్లు: (లక్షలు) | 17.55 |
| 2 | విద్యుత్ వినియోగం (ఆ.సం. 2020-21) (మి.యు.): | 12,232 |
| 3 | ఒప్పంద సామర్ధ్యం (లక్షల ఎచ్.పి.): | 116 |
| 4 | సంవత్సర సబ్సిడీ (రూ. కో.): | 8353.6 |
| 5 | వినియోగం (యూనిట్లు/ ఎచ్.పి./ సం.) | 1059 |
| 6 | వినియోగం (యూనిట్లు/ పంపు/ సం.) | 6970 |
| 7 | సబ్సిడీ/ పంపు/ సం. (రూ.) | 47,601 |

### పట్టిక 2. వినియోగం

| సీజను | వ్యవధి | నెలలు | రోజు సగటు గంటలు (గంటలు/ ఎచ్.పి.) | నెల వినియోగం ఒక్క ఎచ్.పి.కి (యూనిట్లు/ ఎచ్.పి. / నెల) | నెల వినియోగం (మి.యు./ నెల) | వార్షిక వినియోగం (యెమ్. యు.) | % విద్యుత్ వినియోగం |
|---|---|---|---|---|---|---|---|
| ఖరీఫ్ | జూన్ 1వ వారం నుండి నవెంబరు | 6 | 2.20 | 65.9 | 790.7 | 4744.44 | **39%** |
| రబీ | నవెంబరు 1వ వారం నుండి మర్చ్ | 4 | 4.30 | 129.0 | 1548.0 | 6192 | **51%** |
| అన్ – సీజన్ | ఏప్రిల్ మరియు మే | 2 | 1.80 | 54.0 | 648.0 | 1296 | **11%** |
| **మొత్తం సంవత్సరం** | **ఏప్రిల్ నుండి మార్చి** | **12** | **2.8** | **84.9** | **1019** | **12232** | 100% |
| **ప్రతి ఎచ్.పి.కి వార్షిక వినియోగం (యూనిట్లు/ ఎచ్.పి. / సం.):** | | | | | **1059** | | |

## పట్టిక 3. సబ్సిడీ

| # | జిల్లా | కనెక్షన్లు | మొత్తం లోడు (ఎచ్.పి) | సబ్సిడీ (రూ. కో) |
|---|---|---|---|---|
| 1 | శ్రీకాకుళమ్ | 31526 | 2,19,349 | 140.0 |
| 2 | విజయనగరం | 45241 | 3,15,394 | 201.3 |
| 3 | విశాఖపట్నం | 45158 | 3,71,381 | 237.0 |
| 4 | తూర్పు గోదావరి | 52650 | 5,38,955 | 344.0 |
| 5 | పశ్చిమ గోదావరి | 98254 | 10,30,592 | 657.8 |
| | **తూర్పు వి.కం.** | **2,72,829** | **24,75,671** | 1580.2 |
| 1 | కృష్ణ | 1,05,153 | 4,86,740 | 329.5 |
| 2 | గుంటూర్ | 1,00,456 | 4,90,955 | 332.4 |
| 3 | ప్రకాశం | 1,84,000 | 11,49,475 | 778.3 |
| | **మధ్య వి.కం.** | **3,89,609** | **21,27,170** | 1440.2 |
| 1 | నెల్లూరు | 192925 | 9,49,055 | 728.0 |
| 2 | చిత్తూరు | 289544 | 18,52,479 | 1421.0 |
| 3 | వై.యెస్.ఆర్. కడప | 160129 | 13,09,462 | 1004.5 |
| 4 | అనంతపురం | 272607 | 18,20,367 | 1396.4 |
| 5 | కుర్నూలు | 177263 | 10,21,349 | 783.5 |
| | **దక్షిణ వి.కం.** | **10,92,468** | **69,52,712** | 5333.3 |
| | **మొత్తం** | **17,54,906** | **1,15,55,552** | **8353.7** |

**పట్టిక 4. వ్యవసాయ కనెక్షన్లు**

| # | జిల్లా | 3 ఎచ్.పి. | 5 ఎచ్.పి. | 7.5 ఎచ్.పి. | 10 ఎచ్.పి. | 10 ఎచ్.పి. పైన | మొత్తం పంపులు | వాటా | సగటు ఎచ్.పి. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) |
| 1 | శ్రీకాకుళమ్ | 12093 | 10048 | 2372 | 2522 | 4491 | 31526 | 2% | 5.8 |
| 2 | విజయనగరం | 16778 | 13440 | 3692 | 5645 | 5686 | 45241 | 3% | 6.0 |
| 3 | విశాఖపట్నం | 8891 | 16371 | 4639 | 7708 | 7549 | 45158 | 3% | 6.9 |
| 4 | తూర్పు గోదావరి | 1445 | 17053 | 7318 | 14221 | 12613 | 52650 | 3% | 8.3 |
| 5 | పశ్చిమ గోదావరి | 3384 | 29889 | 14682 | 24510 | 25789 | 98254 | 6% | 8.4 |
|  | **తూర్పు వి.కం.** | **42591** | **86801** | **32703** | **54606** | **56128** | **2,72,829** | **16%** | **7.4** |
| 1 | కృష్ణ | 47,819 | 40,155 | 148,69 | 1519 | 790 | 1,05,153 | 6% | 4.6 |
| 2 | గుంటూర్ | 45,690 | 42505 | 6,700 | 2011 | 3,550 | 1,00,456 | 6% | 4.6 |
| 3 | ప్రకాశం | 32,150 | 75,150 | 60,210 | 4500 | 90,35 | 1,84,000 | 10% | 5.9 |
|  | **మధ్య వి.కం.** | **1,25,659** | **1,57,810** | **66,910** | **8030** | **4340** | **3,89,609** | **22%** | **5.0** |
| 1 | నెల్లూరు | 39160 | 132275 | 19312 | 1820 | 358 | 192925 | 11% | 4.9 |
| 2 | చిత్తూరు | 59443 | 109963 | 75454 | 33525 | 11159 | 289544 | 16% | 6.1 |
| 3 | వై.యెస్.ఆర్. కడప | 11633 | 41383 | 56141 | 37285 | 13687 | 160129 | 9% | 7.5 |
| 4 | అనంతపురం | 9269 | 115201 | 126206 | 16861 | 5070 | 272607 | 16% | 6.5 |
| 5 | కుర్నూలు | 3058 | 133376 | 30846 | 8571 | 1412 | 177263 | 10% | 5.7 |
|  | **దక్షిణ వి.కం.** | **122563** | **532198** | **307959** | **98062** | **31686** | **10,92,468** | **62%** | **6.1** |
|  | **మొత్తం** | **2,90,813** | **7,76,809** | **4,07,572** | **1,60,698** | **92,154** | **17,54,906** | **100%** | **6.1** |

**శ్రీకాంత్ నాగులాపల్లి**

**ప్రభుత్వ కార్యదర్శి**

**విభాగాధికారి**